గడచిన రోజులు

(శివ పేజీ తరువాయి)

అయే ఉత్తరాల వరంపర సిన్నార్ చెయ్యాలంటే పోలీసు వాళ్ళకుకూడా కష్టమే బోలెడంత శ్రమ మాకు వచ్చేది మేము నంపేవి ఉత్తరాలలో పోలీసువాళ్ళు ఆమోదించని వాక్యాలకు నల్లరంగు పూయబడేది. క్రమక్రమంగా ఈ మనిని తుడిచివేసే కిటుకులను మాలో కొందరు కనిపెట్టారు. "పనిపాటూ లేనివాడి బుర్ర దెయ్యాల కార్ఖానా" అనే ఆంగ్ల సామెత వుండనే వున్నదిగదా! అంచేత పోలీసు వాళ్ళ మనిషూత ప్రక్రియకు విరుగుడు కనిపెట్టడంలో మేము బోలెడంత కృషి చేసేవాళ్ళము. ఈ సంగతి తెలుసుకున్న పోలీసులు క్రొత్త పద్ధతులు అవలంబించేవారు. ఇదొకరకమైన తమాషా పోటీ మాకు సరదాగానే వుండేది కాని సెన్సారువాళ్ళకు మాత్రం చికాకు కలిగేది.

కాలక్షేపానికిమాకులోటుండేదికాదు. పాయంత్రాలు రేడియో వినే సౌకర్యం వుండేది బుద్ధిపుడితే అది వినేవాళ్ళం. అదిగాక బయటనుండి పుస్తకాలు తెప్పించుకోడానికి అనుమతినిచ్చేవారు వైజ్ఞానిక గ్రంథాలకు ఆసలే నిషేధం లేదు. నేను వైద్య గ్రంథాలు తెప్పించుకుని చదువుకునే వాడిని.

దేహ పరిశ్రమకోసం ఎవరికి తోచిన మార్గాలు వారు అవలంబిస్తూ వుండేవారు. ఉదయాన్నే లేచి నడిచేవారు కొందరూ. స్నానమూపూజావగైరాలు ముగించి సావకాశంగా నడకకు బయలు దేరేవారు కొందరూ, ఠంగేలూ. బిస్కీబూ తినేవారు మరికొందరూ, ఇలా రకరకాల వ్యక్తులుండేవారు. పద్ధతులు వేరైనా అందరి శాస్త్రయమూ ఒక్కటే! ఆరోగ్యాన్ని కాపాడుకోవడం. ఈ సందర్భంలో శ్రీ వాగప్పగురించి కొంచెం చెప్పాలి. ఆయనది ఉక్కు శరీరం. వరుగు లంకించుకుంటే రైలు ఇంజనువలె పరుగెత్తేవాడు. ఆతర్వాత గదిలోకి వచ్చి అప్పటికి పట్టిన చెమట చాలదన్నట్లు ఒక ముతక రుమ్మటి ఆపాదమస్తకం కప్పుకొని ఒక గురుస్తూ పడుకునేవారు. ఎందుకయ్యా అంటే "ఇంకా బాగా చెమట పట్టి లోపలవున్న మాలిన్యం అంతా పోవడానికి" అని సమాధానమిచ్చేవారు, ఆ పద్ధతి మాకుకోపలసిందని డాక్టర్ గా ఆయనకు సలహా ఇచ్చాను. ఏమైతేనేం శరీరకష్టం గట్టిగా చేసే వారిలో అప్పటిలో త్రిభాగస్వుఒకరు. సెన్నిన్ ఆడినా అంతే. తరువాత ఇదేగా అంత!

అపథ్యాహారులు

ఒక్క ప్రాణి వాళ్ళు. అపథ్యాహారులు. నమాజానికి గొల్లపూడి వీరాస్వామిశాస్త్రిగారు (స్వామి నీరాం) జాయకులు. ఆయన ముఖాలో ముఖ్యులు శ్రీ వేణి చలపతిగారు. మధ్య మధ్య కొద్దిరోజులు డాక్టర్ అమంచర్ల చలపతిరావుగారు కలిసేవారు కాని, మళ్ళీ మామూలువాళ్ళతో చేరేవారు. అపథ్యాహారులకు కావలసిన ఆహార సామగ్రి కూడా నమష్టి పదార్థాలమండే సరఫరా చేసేవారు.

అపథ్యాహారులు పాలూ, వెన్నా, పళ్ళూ, గోధుమపిండి, చక్కెర-వెన్నా కలిపినమిశ్రమం. చెరుకుపానకం, తేనే వచ్చికూరలూ వగైరా సేవిస్తూ వుండేవారు. ముఖ్యమైనవి మాత్రం పాలూ, పళ్ళూ! గొల్లపూడివారితో డాక్టర్ చలపతి "చక్కెర పదార్థాలు అనగా బియ్యం గోధుమ వగైరాలు బాగా వచనమైతేకాని అరగవు అంచేత అవి అట్టే మంచివికావు" అని వారించేవారు నీ రామ శాస్త్రి గారు. "అయితే మేమంతా బరువు తగ్గకుండా ఎలా ఆరోగ్యంగా వుండగలుగుతున్నాం?" అని సవాలు చేసేవారు. దానికి డాక్టర్ చలపతి "మీరు త్రాగే నీరున్నర, రెండునేర్ల పాలే అందుకు కారణం. అవి తీసేస్తే మీ బరువు తెలుస్తుంది. మీకు వస్తుతంవున్న ఆరోగ్యం వుండదు."అని జవాబు చెప్పేవారు.

పాలు ఎంత శ్రేష్ఠమైన ఆహారమో గాంధీజీ స్వీయ చరిత్రలో విశదీకరించారు. అయినే ఆవుపాలు మొదలైనవి విసర్జించి మేకపాలు ఎందుకు ఎన్నుకున్నారో అదీ వివరించారు మన దేశంలో పశువులను పాలవాళ్ళు పెట్టే బాధలు చూసి సహించలేక పాలు త్రాగడం మానివేశారు. దూడలకు పాలు వదలకుండా నాకు మాత్రంగా ఇచ్చి చివర కవి చనిపోతే చాటపెయ్యల సహాయంతో పశువులను దగాచెయ్యడం ఆయనకు బాధ కలిగించింది ఇలాంటి అన్యాయాలు ఆరుగుతున్నంతకాలం పశువులపాలు ముట్టనని శపథం చేశారు.

అటుతర్వాత కొంత కాలానికి గాంధీకి సుస్తీచేసి బలహీనులయారు. మందులు ఎలాగూ వాడరు. మాంసకృష్టులు అసలే ముట్టరు. కేవలం శాకాహారం మీద ఆరోగ్యం కోలుకోవడం ఎలా? ఆలోచనతో పైర్యులూ. ఆయుర్వేద పైర్యులూ. యునానీహకీములూ అందరూ ఆయనకు ఒకే సలహాచెప్పారు పాలు తీసుకోకతప్పదన్నారు లేకపోతే మృత్యు తప్పదన్నారు. మిత్రులందరూ ఒకటే చేశారు అన్నారు గాంధీజీ తన శపథాన్ని కొంత సడలించి మేక పాలు త్రాగడానికి ఒప్పుకున్నారు.అవి కూడా శ్రేష్ఠమైనవే కావడం చేత పైర్యులు సంతోషించారు ఆపాటి సడలింపు సహజం నియమం ఉల్లంఘనమేనని మొదట్లో కొంత మథన పడ్డారు.

ఉత్తర హిందూస్థానంలో మేకపాలే కాక గొర్రెపాలు, ఒంటెపాలు విరివిగా ఉపయోగించే ప్రాంతాలుచాలావున్నవి. రాజస్థానీయులు ఒంటెపాల పెరుగు చేసుకోవడమేకాక టీ కాఫీలలో కూడా అవేపాలు వాడుతారు. "గంగి గోవు పాలు గరిటెడైనను చాలు, కడివెడైన నేమి ఖరముపాలు" అన్న వేమన్నగారి సూక్తి అధునిక విజ్ఞానశాస్త్రముముందు నిలువదు. ఆ మాటకువస్తే చంటి పిల్లలకు ఆవుపాలకంటె గాడిదపాలు శ్రేష్ఠమని ఆధునిక విజ్ఞానం చెబుతున్నది. ఆవుపాలలోకన్న గాడిదపాలలో క్రొవ్వు పదార్థం తక్కువ వుంటుంది పైగా తల్లిపాలవలె తియ్యగా వుంటాయి సులభంగా జీర్ణమౌతాయి. పాలు ఏవైనా మనిషి ఆరోగ్యానికి మంచివి.

అమెరికాలో ఆవుపాల ఉత్పత్తి విపరీతం. వినియోగానికి మించిన ఉత్పత్తి జరుగటంవల్ల వాళ్ళు కడవలకొద్దీ పాలు పండులకు పోస్తారు. ఈరీత్యాచూస్తే ఎవరు ఎక్కువ ఘాతదయాపరులు! పండుల్ని సహితంపాలలో పెంచేవాళ్ళా? లేక దూడల్ని పాలులేక ఎండబెట్టి చంపి పశువులపాలు లాక్కునేవాళ్ళా? జిజ్ఞాసువులు లోతుగా ఆలోచిస్తే బాగుంటుంది.

ఆస్ట్రేలియావద్ద న్యూగినీ ద్వీపంలో నివసించే ఆదిమ జాతులవారిలో శిశు మరణాలు చాలా ఎక్కువ. పుట్టిన పిల్లలలో అధికభాగం చనిపోతూ వుంటారు. ఆ జాతివారికి పండులు ముఖ్యమైన సంపద. వాళ్ళ ఆర్థిక జీవితం పండుల మీద ఆధారపడి వుంది. అందువల్ల తల్లి చచ్చిన పండిపిల్లలకు నీళ్ళాడిన స్త్రీలు చనుబాలిచ్చి పెంచుతారు. ఒక ప్రక్క తన శిశువుకు పాలిస్తూ మరొక ప్రక్క పండి పిల్లకు పాలిచ్చే బాలెంతల దృశ్యాలు అక్కడ సర్వసామాన్యం.

ఫ్రాన్సు దేశంలో ఆవుపాలవాడకం ప్రారంభం కాకముందు తల్లి పాలులేని పిల్లలకు గాడిదపాలు పోసి పెంచేవారు. అలాంటి ఉదాహరణలు ఎన్నైనా ఇవ్వవచ్చు.

ఇంతకూ అపథ్యాహార ప్రవక్తలోంచి పాలూ, వాటిరకాల ఉపాఖ్యానంలోకి వెళ్ళాను. మళ్ళీ విషయానికి వద్దాము కొన్ని పదార్థాలకు పరిమితమైనంత వరకూ అపథ్యాహారం శరీరారోగ్యానికిమంచిదనీకానీపూర్తిగా అనుసరించడానికి ఆ సిద్ధాంతం అనువైనదికాదు అయితే ఎవరి వెర్రి వారికానందం. కొంతవయస్సు మళ్ళిన తర్వాత కొందరికికొన్నిరకాల చాదస్తాలు అంటుకొంటాయి. అటువంటి ప్రత్యేకవ్యక్తులు తమ మార్గంలో కొంత ఆనందం పొందవచ్చు. కాని సాధారణ వ్యక్తులు మామూలుగా నలుగురూ అవలంబించే విధానాలనే అనుసరించడం శ్రేయస్కరం.

ఆహార విధానాల ప్రసక్తివచ్చింది కనక ఇక్కడ ఇంకొక హంగామాన్ని పేర్కొనడం అప్రస్తుతంకాదు. మేము తంజావూరు జైలుకు బదిలీ అయిన తర్వాత అక్కడ ఒక పెద్ద వివాదం చెలరేగింది. గాంధీజీ శిష్యులు శాకాహారులుగా వుండాలా - మాంసాహారం కూడా తీసుకోవచ్చునా? అని తర్జన భర్జన వచ్చింది. స్థూలంగా చెప్పవలసివస్తే శాకాహారం తినని మనిషి వుండడు. మాంసాహారులుకూడా శాకాహారం తింటారు. కేవలం శాకాహారులు మాత్రం మాంసాహారం ముట్టరు. గాంధీజీ అనుయాయులుగావుంటూ అహింసా సిద్ధాంతానికి కట్టుపడి శాంతి సైనికులనివించుకుంటున్న వాళ్ళు మాంసాహారాన్ని పూర్తిగా విసర్జించాలని కొందరు వాదించారు. ఈ వాదనవై పెద్ద సభలు జరిగాయి శాకాహార వాదాన్ని గట్టిగా సమర్థించి నాయకత్వం వహించినవారు సుప్రసిద్ధ సంస్కృత పండితులూ అర్హ విద్యావేత్తలూ అయిన శ్రీ జటావల్లభుల పురుషోత్తంగారు ఆయన నాకు ఇంటర్ మీడియట్‌లో తెలుగులో ట్యూటర్ గా వున్నట్టు గుర్తు ఆయనకా విషయాన్ని గుర్తుచేసి "మాస్టర్ గారూ" అని పిలిచేవాణ్ణి. మాంసాహారం తప్పకాదని శ్రీ మంతెన వెంకటరాజుగారు మొదలైనవారి వాదన. మరికొందరు కూడా మాంసాహారాన్ని సమర్థిస్తూ గాంధీజీకి ఎదురు వంక్తిలోనే ఎవరికి కావలసిన ఆహారం వారు తినేవారు కదా; దీనికంత రాద్ధాంత మెందుకని వాదించేవారు. ఇలాంటి వాదాలకు అంతం వుండడం. తుది నిర్ణయాలంటూ వుండడం అసాధ్యం కాబట్టి ఎంత వాదించినా అంతూ దరీ వుండేదికాదు, ఎవరి వాదన వాళ్ళు వదులుకోనూలేదు ఆహార విధానాన్ని మార్చుకోనూలేదు. ఎవరి పంథాలో వారు వండుకొని ఎవరికి కావలసినది వారు తింటూ వుండేవారు.

ఆవిధంగా భోజన విషయంలోకూడా జైలులో అనంతమైన వైవిధ్యం గోచరించేది. శాకాహారం మాంసాహారం అనే విభేదాలే కాక వాటిలో మళ్ళీ ప్రాంతాల వారీగా విభజన. ఆంధ్రులు తమిళులు కన్నడిగులు మళయాళీలు. ఎవరి వంటశాల వారికి ప్రత్యేకం. ఇవన్నీ చాలవన్నట్లు అపథ్యాహారులు. వాళ్ళొక తెగ, వీటిలో ఎవరితోనూ పొత్తు కలియని ప్రత్యేక మహనీయులు మరికొందరుండేవారు. వారు నలుగురైదుగురుంటే వ్యయంపాకం చేసుకునేవారు. సంఘంలో విభిన్నమనస్తత్వాలు జీవన విధానాలు జైలుగోడల మధ్యకు కూడా వచ్చి కోలాహలం చేసేవి. విభిన్న మానసిక సామాజిక స్థాయిల వాళ్ళు జైలులో ఒకచోటకలిసి జీవించవలసిన అగత్యం ఏర్పడే సరికి వ్యక్తుల నైసర్గిక స్వభావాలు బయటికి రాకతప్పదు. అయితే అందరినీ బంధించే ఆశయాలు అనుభూతులు లక్ష్యాలు కొన్ని వుండేవి కనక బాటి ఫలితంగానే అందరమూ ఒకచోట చేర్చబడ్డాము కనక నిసర్గస్వభావాలు తొంగిచూసినా పొలిపొంగువలె క్షణంపైకి ఉబికినా అవన్నీ చివరకు సర్దుకువేవి. సమస్యలు కెరట్టం తీరాన్ని చేరుకుని చల్లారి తిరోగమించినట్లు చివరకు చప్పబడిపోయేవి.

(ఇంకావుంది)

జంటు పరివర్తన

(శివ పేజీ తరువాయి)

అదే సహనం.... కాదు.... కాదు.... ఓర్పు.

సూర్యుడు పశ్చిమ కొండల్లోకి దారితీస్తున్నాడు విశ్రాంతికొరకు కాబోలు. ఆయన తన కర్తవ్యాన్ని నెరవేర్చి ఏ చీకూ చింతా లేకుండా, అనేక రకాల బాధలతో తీరని సమస్యలతో సతమతమవుతున్న మానవుల్ని వగలల్లా తిరిగాతిలకించి వెళ్తాడుమరీ.. పశ్చిమ కొండల్లోకి

అప్రయత్నంగా వెనక్కు తిరిగాడు భానుమూర్తి. ఆశ్చర్యపోయాడు. భాస్కర్ తన వెనకాలే కొంతదూరంలో దీపు పెట్టి అటుగా తిరిగి, దీర్ఘంగా ఆలోచిస్తున్నాడు భానుమూర్తి పిలవడంతో భాస్కర్ దగ్గరగావచ్చి అతని ప్రక్కగా కూర్చున్నాడు. ఏవో కబుర్లు చెప్పుకుంటున్నారు.

* * *

భాస్కర్ కఠిన హృదయుడేఅయినా అతనిలో ఒక గొప్పతనముంది అది ఏమిటంటే భానుమూర్తి ఏదిచెప్తే అది తక్షణమే నిర్వర్తిస్తాడు కానీ అదితనకు చేతకానిదయితే కమేసి చేతయేటట్లు ప్రయత్నిస్తాడు. భానుమూర్తి దయామూర్తి భాస్కర్‌కు భానుమూర్తంటే గౌరవమూ మర్యాద, భక్తి శ్రద్ధలున్నాయి అతడన్నది "తూ, చ" తప్పకుండా ఆచరిస్తాడు భాస్కర్. అయితే తను కొన్ని విషయాలలో అతని మాటవినలేదు.....అందుకు పశ్చాత్తాపపడ్తుంటాడు.

* * *

ఇద్దరూ కూర్చుని ఏదో ఆలోచిస్తుండడంచేత ఇద్దరి మధ్య నిశ్శబ్దం అలముకుంది. ఎవరూ మాట్లాడడం లేదు. భాస్కర్‌కి ఒక వాటి సంఘటన గుర్తుకొచ్చింది.

అప్పుడు కూడా యిక్కడే యిలాగే కూర్చున్నారిద్దరు.

"భాస్కర్, నేనొక్కటడుగుతాను. సూటిగా జవాబు చెప్తావా?" అని ప్రశ్నించాడు భానుమూర్తి.

"ఊ అడుగు"

"అడుగు కాదూ పాఠాశమూ కాదూ! నిజంచెప్పాలి సుమా!" భానుమూర్తి కిలకిల నవ్వుతూ అన్నాడు.

"అలాగే" అన్నాడు తను.

"నీవు ఎవ్వుడూ. ఏదో ఆలోచిస్తున్నట్లు. అగుపడ్తావ్. దానికి గల సరియైన కారణం ఏమిటో తెల్పుకోవచ్చా!" అన్నాడు భానుమూర్తి సూటిగా అతని (భాస్కర్) కళ్ళలోకి చూస్తూ.

"ఎవ్వే! అ లేం లేదు....అహఁ.... ఊ....రికే.... నే...." అన్నాడు తత్తరపాటుతో బిత్తరపోతూ. యిదేమిటి యిలాంటి కఠినప్రశ్న భాను అడుగుతాడని తను కల్లోనైనా ఊహించలేదు.

"భాస్కర్, ఎందుకలా బిత్తరపోతావ్. ఏదో దాస్తున్నట్లు నీముఖం స్పష్టంగా చెబుతుంది. బాధగ్గర దాపరికమెందుకు....బ్రదర్. నీం నాతో చెప్పకూడదా?" అని దీనంగా, జాలిగా భానుమూర్తి అడిగేసరికి చెప్పాలన్పించింది భాస్కర్‌కు.

"భానూ! నిజంగా చెబుతాను, నీకంటే నాకు అప్తులెవ్వరూలేరు. నాకు సరోజతో వివాహం కాకపూర్వం. నేను మెడికల్ కాలేజీలో చదివేప్పుడు, నేను ఒక అమ్మాయిని ప్రేమించాను" అని తడబడుతూ తటపటాయించి మళ్ళీ మొదలెట్టాడు. "ఆ అమ్మాయికూడా నన్ను ఎంతగానో ప్రేమించింది. కానీ, కారణాంతరాలవల్ల, ఆ అమ్మాయికి మరో అబ్బాయితో, నాకు సరోజతో వివాహమయింది. అంత గాఢంగా ప్రేమించుకున్న తర్వాత....." ఆర్తోక్తిలోనే ఆగిపోయాడు భాస్కర్.

"విడిపోవడం కష్టమంటావ్ కదూ". అన్నాడు భానుమూర్తి

"కాదామరి!!" అన్నాడు భాస్కర్.

అందుకొరకేనా, నీవు ఆమెనుగూర్చి ఆలోచిస్తుంటావ్" అని ప్రశ్నించాడు భానుమూర్తి

"ఊఁ అవును."

"నువ్వు ప్రేమించిన అమ్మాయికంటే సరోజ అందగత్తెనా?"

"ఆమె అందంలో వెయ్యోవంతు కూడా పోలదేమో సరోజ" అన్నాడు భాస్కర్.

ఇంతలో నలుమూలల్నుంచీ భయంకరమైన నన్నని చీకట్లు భూమిని తమ బాహువుల్లోకిలాక్కుంటున్నాయి అప్పటికే బాగా చీకటి పడడంచేత, ఆ సంభాషణ అంతటితో ముగించి, ఎవరిళ్ళకు వాళ్ళు బయల్దేరారు. భానుమూర్తి కూడా యింటిదాకా వచ్చి వెళ్లాడు ఆరోజు.

పై సంఘటన యిద్దరి మనసుల్లోనూ తళుక్కుమని మెరిసి మాయమైంది. అక్కడ ఆవరించివున్న నిశ్శబ్దాన్ని సూటిగా చీలుస్తూ, "భాస్కర్! నీవు ప్రేమించానన్నావే, ఒక వ్యక్తిని, ఆమె గూర్చేనా యింకా ఆలోచించేది"? అని ప్రశ్నించాడు భానుమూర్తి.

అదిరిపడ్డాడు భాస్కర్. "ఊఁ.... ఉహూఁ....కాదు....."అన్నాడు తెరుకుగా.

"నా వద్ద దాపరికమెందుకు బ్రదర్. నిజంచెప్పు ఆమె గురించేకదూ నీ ఆలోచన" అని అన్నాడు సూటిగా కళ్ళలోకి చూస్తూ భాను.

"అవును" అన్నాడు భాస్కర్ దొరికిపోయిన దొంగలాగ.

"భాస్కర్, ఆ ఆలోచనే నీ జీవితాన్ని, నీ సంసారాన్ని తుణతుణం కుంగదీస్తుంది ఆమెను నీవు హృదయపూర్వకంగా ప్రేమించావనుకో. నేను కాదనను. కాని విధి నీ మీద కక్షకట్టింది ఆమెతోకాక వేరొకతో నీ వివాహమయ్యింది. నీ బాధ నాకూ తెలుసు. పశ్చాత్తాపంలో నీవొక్కడివేకాదు....భగ్న ప్రేమికుడివి, అనేకు లున్నారు. కానీ అందరూ నీలాగ సంస్కారహీనులై జీవితాల్ని నాశనం చేసుకోవడం లేదు. అభం, శుభం ఎరుగని సరోజను నీవు ఎంత బాధపెడ్తున్నావో....ఒక క్షణం ఆలోచించావా? ఆమె మానసికంగానూ, భౌతికంగానూ ఎంత బాధను అనుభవిస్తుందో నీకేం తెలుసు? సరోజనే నీవు ప్రేమించిన అమ్మాయనుకొని ప్రవర్తిస్తే మీ జీవితం స్వర్గం కాదా? బాగా ఆలోచించుకో. చదువుకున్నవాడివి. మనుషులంతా ఒకే విధంగా వుండరు. పూవుకు కావి ఎలా అవసరమో, కావికి పూవు కూడా అలాగే అవసరం కదా! ఈ రెండింటిలో ఏది లేకపోయినా క్రమవ్యర్థమౌతుంది. మనుషుల స్వభావాలు కూడా అంతే. ఆ స్వభావాల్ని అర్థం చేసుకొని ప్రవర్తిస్తే, ఆనందాన్ని అనుభవించగలం. గుడ్డిగా ప్రవర్తిస్తే, సృష్టికర్తను అవమానించినవాళ్ళమౌతాము. నేను సరోజనుద్దేశించి యీ లెక్చరంతా యిస్తున్నాననుకోకు. నీ సుఖం కోరి యిలా చెపుతున్నాను. నీవు బాగా ఆలోచించుకొని ప్రశ్నేత్తర నిర్ణయానికొస్తే, మీ యిల్లే ఒక స్వర్గమవుతుంది. పమంటావ్" అని ముగించాడు తన దీర్ఘోపన్యాసాన్ని భానుమూర్తి.

భానుమూర్తి చెప్పినమాటలు అతనికాలు నూటికి నూరుపాళ్ళు నిజమనే అన్పించింది. తానెప్పుడుయింతలోతుగా ఆలోచించలేదు. భానుమూర్తికి అనుభవం కాబోలు. భాస్కర్‌లో అమితమైన నూర్పు వచ్చినట్లు కూటుతుంది ఆ ముఖం. అంతలోకల్లోలమూ రంగుల్ని మారుస్తూ బయల్దేరారు యిళ్ళకి.

చీకట్లు దట్టంగా అలుముకుంటున్నాయి. అప్పుడే చీకటిచీల్చుకుంటూ పొర్ణమినాటి నిశిరాజు పైకి వస్తున్నాడు వజ్రాలపోల్చి, మేడమీద దిగులుగాకూర్చొని నిశితంగా కెలరోజుల వంక చూస్తున్న సరోజకు బూట్ల ధ్వని వినబడేసరికి గుండెల్లో రైళ్ళు పరిగెత్తాయి. ఆమె గుండె గోడ గడియారంలోని పెండ్యులమ్‌లాగ టక... టకమంటూ కొట్టుకోసాగింది. బూట్ల ధ్వని మరీదగ్గరగా విన్పిస్తుంది. గుండె జల్లుమంది సరోజకు. ఎలాంటి దెబ్బలకూ, తిట్లకు తాను గురికావలసివస్తుందో. మెల్లిగా లేచి పిట్ట గోడజానుకొని నిశిరాజువైపుకు నిశితంగా చూడసాగింది సరోజ తల్లడిల్లుతున్న, భయంకల్గియున్న హృదయంతో, భాస్కర్ వచ్చాడు మేడ మీద కి వస్తూ వే "సరూ..." అని పిల్చాడులానగా. అతనికి అవసరముంటే అపిలుపు అతనికి పరిపాటే. "ఊఁ" అంది సరోజ వాడిపోయిన ముఖంతో. ఆమె గడ్డాన్ని చూపుడు వ్రేలితో పైకెత్తి, "సరూఁ" అని "నన్ను క్షమిస్తావా?" అన్నాడు కన్నీటితో అర్ధనిమీలిత నేత్రుడై దీనంగా ఆమె ముఖంలోకి చూస్తూ. ఏమిటి యిదికలా లేక నిజమా అన్న సందిగ్ధావస్థలో పడ్డ సరోజ ఐదు నిమిషాలవరకు తేరుకోలేకపోయింది. "ఏం సరూ.. మాటాడవేం. అవున్లే నిన్ను చిత్రహింసచేసిన నన్ను నీవెలా క్షమించగలవు? అన్నాడు భాస్కర్ పశ్చాత్తాపపడుతూ. అతని ముఖంలోకి పరీక్షగా. సూటిగా చూసింది. నిజంగానే తన భర్తలో ఏదో తెలియరాని మార్పు....కాదు....కాదు.... పరివర్తన జరిగింది. అలాగే చూస్తుండిపోయింది. "ఏం సరోజా మాట్లాడవేం" అని భాస్కర్ మళ్ళీ రెట్టించడంతో, "మీరే నన్ను క్షమించాలి నేను ఎప్పటికీ అలా అనుకోను." అంది సరోజ తన సంతోషాన్ని అణచుకుంటూ. "అలా కాదు సరోజా....నువ్వు క్షమించాను అంటేకానీ, నేను ఊరుకోను...." అన్నాడు భాస్కర్ చిన్న పిల్లవాడిలాగ, "అబ్బ! మరీ అంత పేచీపెడ్తే ఎలా చెప్పండి" అంది సరోజ గోముగా. "నువ్వు క్షమించానంటేగాని నేనూరుకోను" అన్నాడు భాస్కర్ పెంకిగా. "అలాగే"నంటూ అతనిమీద వాలిపోయింది. నెలరాజు సిగ్గుపడి మబ్బు తెరలలోకి వెళ్ళిపోయాడు.

అప్పుడే యింటికివేరుకున్న భానుమూర్తి, యింటికి కాళంవేసివుండడం చూసి గతుక్కుమన్నాడు. ఇంతలో పక్కింటి కుర్రాడు వచ్చి కాళం చెవులు, ఒక చిన్న చీటీ యిచ్చి వెళ్లాడు. కాళంతీసి డ్రెస్ ఛేంజి చేసుకొని, ధోవతికట్టుకొని, లైట్ వేశాడు. ఆ చీటీ విప్పి చూశాడు. దాంట్లో ఈవిధంగా వుంది: దానిపై ఎలాంటి సంతోషానా లేదు.

"నేను మహిళామండలికి వెళ్తున్నాను. పక్కింటిబాళ్ళింట్లో కాళంచెవులున్నాయ్. తీసుకొండి. ఎనిమిది గంటలకల్లా వచ్చేస్తాను.-కమల."

మెల్లిగా ముక్కలుచేసి పారేసి, తిథివారి ఓరగావేసి మేడమీదికి వెళ్లాడు. చంద్రుడు పరిపూర్ణమైన వెలుగుతో భూభాగాన్ని పరామర్శిస్తున్నాడు. పిట్టగోడమీద కూర్చొని దీర్ఘంగా ఆలోచిస్తూ నుంచున్నాడు భానుమూర్తి చంద్రునివైపుకుచూస్తూ. ఇంతలో కమల మేడమీదికివచ్చింది. వస్తూనే "ఏమండీ, నన్ను క్షమించరూ" అంటూవచ్చి కాళ్ళమీదపడ్డది.వాట్ .... ఆశ్చర్యంలో తేలిపోయిన భానుమూర్తి ఐదు నిమిషాలవరకు మాట్లాడలేదు. మెల్లిగా ఆమె భుజాలుపట్టుకొని లేపి చూపుడు వ్రేలితో గడ్డాన్ని పైకెత్తి "మనలోమనకి క్షమాపణలేంటికమలా?" అని లాలనగా, ఆమె కన్నీటిని తుడిచాడు భానుమూర్తి. తత్కలితంగా అతని వక్షస్థలం మీద తల అన్చింది కమల. భానుమూర్తికి సంతోషంతో కనులు మూతపడ్డాయి. వెంటనే ఆనందబాష్పాలు రాలాయి.

మరోక్షణంలో అక్కణుంచీ పారిపోయింది కమల. ఆమెను అనుసరించాడు. కమల లేడిపిల్లలా వంటింట్లోకి దారితీసింది. వంటచేయడానికికాళాలు. వంటింటి ముఖం ఎరుగని, కమల వంటింట్లోకి వెళ్ళిందంటే ఆమెలో ఏదో బలమైన పరివర్తన వచ్చి వుండాలి అనుకుంటున్న భానుమూర్తికి అతని కాళ్ళవద్ద ఒక కవరు మెరిసింది. దానిలో ఈవిధంగా వుంది:

కమలకు....

భాస్కర్ దీవించి వ్రాయునది.... మనము ప్రేమించుకున్న మాట వాస్తవమే, కాని కారణాంతరాలవల్ల నాకు సరోజతో, నీకు భానుమూర్తితో వివాహమయ్యింది వివాహమనేది వెయ్యేళ్ళ వంట అని పెద్దలు చెప్తూ వచ్చారు. ఆ విషయం నీక్కూడా తెలిసిపోదు. చదువుకున్నదానివి. నేను నిన్నటివరకు నా భార్య సరోజను ఎన్ని బాధలికూ, కష్టాలకూ గురిచేశానో నాకే తెలీదు. కాని దూరమాలోచించి భానుమూర్తినాలో జీవనత్యాగిని తెలిగించాడు. అతనికి నేనేవిధంగా కృతజ్ఞతలు తెలుపుతోవాలో అర్థం కావడంలేదు. అతడు నీవిషయమై ఎంతబాధపడ్తున్నాడోనాకుబాగా తెలుసు మనం వివాహితులం. జీవితంలో మళ్ళీ కలుసుకోవడానికి వీలుండదు. బాగా ఆలోచించు. భానుమూర్తి మనస్తత్వం, అతని గుణాలు నాకు తెలుసు. అలాంటి భర్త నీకు లభించడమనేది ఎంతో అదృష్టం. అలాంటి సహృదయుని నీవు పాషాణంగా మార్చుకోకుండా, నీ జీవితాన్నిస్వర్గం చేసుకుంటావన్న నమ్మకంతో నీకీ పుత్తరం వ్రాస్తున్నాను. నన్ను ఒక సోదరునిగా భావించుకొని. గత స్మృతులను పూర్తిగా విస్మరించి. మీ జీవిత నౌకకు చుక్కానివై నడిపించగలవన్న నమ్మకం నాలో వుంది. అందుకే ఈ ఉత్తరాన్ని విడమరచి వ్రాస్తున్నాను. యింక సెలవు చెల్లి, భాస్కర్".

ఉత్తరం చదివిన భానుమూర్తి కండ్ల వెంట ఆశ్రువులు పటపటరాలాయి. ప్రత్యుపకారం జాలోటు అని అనుకుని వంటింట్లోకి దారితీశాడు భోజనానికి.

దూర్తుడి కసిఫలితం

చైకిట చెయ్యిజేర్చి సంధ్యా సూర్యుని అరుణకాంతిలో వెలిగిపోతున్న పడమట దిశను తదేకంగా తన్మయతగా చూస్తున్న సుప్రియ "వారింకా రాలేదేమబ్బా! మధ్యాహ్నమొచ్చిన మిత్రుడు వదిలిపెట్టలేదేమో! లేకపోతే ఇంత ఆలస్యం చేళేవారుకాదు అతన్ని తనెక్కడో చూసింది. ఎప్పుడుచూసిందో ఏమోకాని పరిచయమున్నముఖం అనిపించింది. ఏమో ఎక్కడ చూసిందో! నిత్యజీవితంలో ఎందరో పరిచయం అయి కాలగమనంలో విస్మరింపబడవారు. దాని కంత ప్రాముఖ్యమేముంది .... అరె! అతనికాదాలేదే మిటి ఈ రోజు తనెంత సంతోషం ఉత్సాహంగా ఎదురుచూస్తోందో అయినంత ఆలస్యం చేశారేమిటి! తియ్యతియ్యటి మైసూర్ పాక్ నోట కందించి అంతకంటె మధురమైన సంగతి చెవిలో చెప్పాలని ఎంత మురిసిపోతోంది తను ఇలా ఊహించి ఉవ్విళ్ళూరి పోవటమే కాని అయనతో బ్రతిమాలించుకోకుండా చటుక్కున చెప్పెయ్యగలదా? నిగ్గు తన నోటిని విప్పనిస్తుందా? ఎలా చెప్పాలి! మనకు పాపాయి పుట్టబోతోందనా ....

ఎన్. సీతాదేవి

ఊహూఁ మీరు తండ్రి కాబోతున్నారనా? కాదు! అలాకథల్లోలాతను చెప్పలేదు.

"సుప్రియా!"

బయటనుంచి వినిపించిన పిలుపు సుప్రియ మధుర భావనలు చెదరకొట్టింది. భర్తమాటకి సుప్రియ చెంపలు చెంపురంగు నిపులువుకున్నాయి ఆమె ముఖం నవ వధూవిలాసంతో అవ్యక్తమైన ఆనందంతో వెలిగిపోతోంది. లోపలికొచ్చిన భార్యవైపు చిత్రంగా నఖశిఖ పర్యంతం తీక్షణంగాపరికించాడు ప్రభాకరం. భర్త వాలకంగమనించని సుప్రియ చిరునవ్వుతో దగ్గరగా వచ్చి "ఈరోజు ఇంకాలస్యంగా వచ్చారేమిటి?" అంటూ కోటు అందుకోబోయింది.

ప్రభాకరం విసురుగా కోటునియారంగా విసిరి నిన్నటి కళ్ళతో .... "రామం నీకు తెలుసా?" తీవ్రంగా అడిగాడు. భర్త ముఖభంగిమల్ని అప్పటికి పరికించిన సుప్రియ రెండడుగులు వెనక్కివేసి భయంగా "రామంఎవరు?" అంది. "ఎంతవటన!" కసిగా అని- "అదే మధ్యాహ్నాం నాతో వచ్చినతను అతనికి నువ్వు తెలుసునట. నీ నీచవ బ్రతుకూ తెలుసు!"ప్రభాకరం ఇంకేదో అనే లోపలే .... "అవండి మీ ధోరణి ఎవడో వారిన పోయే దానయ్యని ఇంటికి తీసుకొచ్చి వాడెవడో నీకు తెలుసా అంటూపమిటి చెప్పటం. పైగా నా బ్రతుకును ఎంచటమేమిటి? ఆ దౌర్భాగ్యుడెవరో ఏమో?" సుప్రియ కటువుగాఅంది.

ప్రభాకరం ఆవేశంలో ఊగిపోతూ "ఆ దౌర్భాగ్యుడెవరో నే చెప్పనా? నీ చిన్నవాటి ప్రియుడు అఖిల అన్నగారు. రామచంద్ర ఏం? ఇంకా వివరాలు కావాలా?"వ్యంగ్యంగాఅన్నాడు

"ఏవరూ? అఖిల అన్న గారా?" సుప్రియ కంఠం తడబడింది. ప్రభాకరం హేళనగా చూశాడు. భార్యవైపు "నీ బ్రతుకేదో తెలిసింది!" అన్నట్టు.

సుప్రియ బరువుగానిట్టూర్చి"అయితే ఏమంటారు. అఖిల నా క్లాస్‌మేట్. ఆ పరిచయం వల్ల వాళ్ళన్నయ్య ఏదో కొంచెం తెలుసు. అయినా అదీ ఎప్పటి మాట పన్నెండు సంవత్సరాల క్రితం చూశానతన్ని! వాకేం గుర్తిస్తుంది? వణికే గొంతుకతో సుప్రియ చెప్పింది.

"....ఏమనాలి! నీ నటనంతా తెలుసుకున్నానంటున్నాను. ఇంకొక క్షణం ఇక్కడుండటానికి వీల్లేదు అంటున్నాను." ప్రభాకరం గర్జించాడు.... "ఏమిటీ!" సు

వారం గ్రహబలం

19-4-1964 మొదలు 25-4-1964 వరకు

గ్రహస్థితి

మేషంలో రవి. గురు. వక్రిబుధులు వృషభంలో శుక్రుడు. మిథునంలో రాహువు.ధనస్సులో కేతువు.కుంభంలో శని. మీనంలో కుజుడు కర్కాటక, సింహ, కన్యలలో చంద్రుడు

మేషం

(అశ్వని. భరణి. కృత్తిక 1)

శ్రమ అధికంగా ఉంటుంది గౌరవ లోపం రాకుండా పనులు అనుకూలిస్తాయి. మీరు అందరితో కలసికట్టుగా ఉంటామన్నా కారణంలేని అనుమానాల వల్ల ఎదుటివారు మిమ్ములను సరిగా అర్థంచేసుకోలేరు బంధువులకు మేలుకలిగించాలని చేసేకృషి వృథా అవుతుంది. మీ వల్ల కావలసిన పనులు జరిపించుకొనుటకు ఎదుట పోగడి పెనకాల నిందిస్తారు. కోర్టుకచ్చేరి వ్యవహారాలను మానుకోండి. రాజకీయాలలో కలుగచేసుకొనే సమయంకాదు. అప్పుడప్పుడు వైరాగ్యం పెరుగుతుంది. పంతావృద్ధి సూచన లున్నవి. కుటుంబంలో మీకు ఉత్సాహంకలిగించే వాతావరణం ఉంటుంది ఆదాయంలోప ముండదు. అనవసరపు ఖర్చులు తగ్గించండి వృత్తి వ్యాపారాలు మామూలుగాసాగిపోతాయి. ఉద్యోగంలో ప్రశంసత ఉంటుంది. 19వ తేదినవంప్రదింపులు జరుపుతారు.

వృషభం

(కృత్తిక 2,3,4,రోహిణి,మృగశిర 1,2)

వైనందిన కార్యక్రమాలలో అవసరాన్నిబట్టి కొన్ని మార్పులతో మీ పనులు జరిపించుకుంటారు. అనుమానంగా తోచిన వ్యవహారాలు చెడిపోకుండా వాయిదా వేయించుకుంటారు. కుటుంబంలో లోగడకలిగిన అభిప్రాయ భేదాలు సర్దుకుంటాయి. ఆదాయంలో చెప్పుకోతగిన మార్పులుండవు. అనవసరపు ఖర్చులు వచ్చివడతాయి. ఇతరులు మీడాంబికాన్నిచూచి ఏలోటూ లేదని అనుకుంటారు. అందుకు తగినట్లు బయటకు ఏ వెలితి కనపర్చకుండా దర్పంగా కాలక్షేపం చేస్తారు. ఒక్కొక్కప్పుడు ఎవరికీ కనిపించకుండా ఏకాంతంగా ఉండాలని ప్రయత్నిస్తారు. పశువృద్ధి ప్రయత్నాలు, వ్యవసాయపు పనులు లాభిస్తాయి. వృత్తి వ్యాపారాలు మామూలుగా మెరుగుగా ఉంటాయి. ఉద్యోగం మర్యాదగా సాగిపోతుంది.

మిథునం

(మృగశిర 3,4,ఆరుద్ర,పునర్వసు1 23)

మీ అంతస్తుకు తగినవారితోసంబంధం పెట్టుకోండి. మీ మంచితనాన్ని వారి స్వలాభాలకోసం ఉపయోగించు కొనుటకు అల్పులు ఒకరిద్దరు దగ్గరకు చేరాలని ప్రయత్నిస్తారు. వారితో వ్యవహరించడం మీ గౌరవానికి భంగకరమవుతుంది. కోర్టు కచ్చేరి వ్యవహారాలు జయప్రదంగా సాగుతాయి. శత్రుజయం కలుగుతుంది. భూములలో యంత్రములు, నీటి వనరుల ఏర్పాటు ప్రయత్నాలు చేస్తారు. రాజకీయాలలో మీకు ఇష్టం లేకపోయినా మీ సలహాలు అవసరముంటుంది. భూములకు సంబంధించిన అగ్రిమెంట్లు పూర్తిఅవుతాయి. భార్యావర్గ బంధువులరాక సంతోషాన్ని కలిగిస్తుంది. వివాహాది శుభకార్య నిర్ణయాలు చేస్తారు. వృత్తివ్యాపారాలు మీలంచనా ప్రకారం సాగుతాయి. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలు పొందుతారు.

కర్కాటకం

(పునర్వసు 4.పుష్యమి. ఆశ్లేష)

సంఘంలో మీమాట చెలామణి అవుతుంది. అనుకున్నప్రకారం పనులు నెరవేరుతాయి. పది మందిలో గౌరవమర్యాదలు పెరుగుతాయి. అధికారులవంటి గొప్పవారిని కలుసు కుంటారు. పుణ్య శుభ కార్యాలలో పాల్గొంటారు. బంధువృద్ధి కలుగుతుంది. గవర్నమెంటు ఆఫీసులకు సంబంధించిన పెర్మిట్లు, లైసెన్సులు సంపాదించుకుంటారు. ఒక ముఖ్యకార్యం నిమిత్తం దూర ప్రయాణాలుచేస్తారు. ఆదాయం పెంచడానికి స్పెక్యులేషన్‌వంటి వాటిలో దిగుతారు. పెద్దలను గౌరవించడం కోరకు. వ్యవసాయవృద్ధికి విరివిగా డబ్బు ఖర్చు చేస్తారు దానధర్మాలుచేస్తారు వైద్య వృత్తిలో ఉన్నవారికి కమీషన్ జేరాలకు ప్రాబల్యం కలుగుతుంది స్త్రీలతో వాగ్వాదాలు నిందలువచ్చే సూచన లున్నవి వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి కనిపిస్తుంది ఉద్యోగంలో నూతన వయస్సులు చేస్తారు శుక్రవారం సంతోషవార్తలందుతాయి

సింహం

(మఘ పుబ్బ. ఉత్తర.1)

మీ వయస్సులోనుండేదు ఫలితం కేకలంది వచ్చినట్లు కనబడుతుంది. తీరా అనుభవించే సమయానికి సామాన్యంగా ఉంటుంది పనిలోఉన్న పనులు ఆప్తుల సహాయంతో నిర్వహించడం మంచిది నూతన ప్రయత్నాలకు ప్రస్తుతంలో ప్రాబల్యం అనుకూలంగా లేదు. మీ ఊహలు క్రమ ఇతరులకు ఎక్కువగా ఉపయోగపడుతుంది. అందరూ గౌరవించి మీ ప్రజ్ఞా విశేషాలు మెచ్చుకుంటారు. బంధుగృహాలలో శుభకార్యాలు జరుగుతాయి. వాటిలో మీ అధ్వర్యం ఉంటుంది. ఇన్‌స్యూరెన్స్, కమీషన్ జేరాలు లాభించును, స్థిరాస్తి ఒప్పందాలు, కొనడం, అమ్మడంలో తృప్తికరమైన ఫలితం కనిపించదు. ఆదాయంలో చెప్పుకోతగిన మార్పులుండవు, రహస్యపు ఖర్చులు చేస్తారు. రాజకీయాలకు దూరంగాఉండండి వృత్తివ్యాపారాలలో కార్య భారం పెరుగుతుంది. ఉద్యోగంలో ప్రోత్సాహ ముంటుంది.

కన్య

(ఉత్తర 2 3 4. హస్త చిత్త 1,2)

మీ కష్టసుఖాలకు బంధు మిత్రులు సహాయపడతారని ఆశి చవద్దు పతి విషయానికి మీ స్వశక్తి మీదనే ఆధారపడి పనులు నిర్వహించుకుంటారు. క్రమ ఎక్కువగాఉంటుంది. చెనుకటి బాధలు, క్రమంగా వర్దుకుంటాయి. ఎటువంటి సమయంలోనైనా మనో ధైర్యాన్ని వదలకండి కిరాయిదారులవల్ల, భూమి కపులు దాక్షవల్ల కొద్ది మనస్థాపాలు కన్పించి సర్దుకుంటాయి కుటుంబ విషయాలలో శాంతి సుఖాలు లభిస్తాయి. ఇతరుల కార్య కలాపాలలోను, కలహాలలోను ఇరుక్కుంటే కోర్టు కచ్చేరీల చుట్టూ తిరగవలసిఉంటుంది మీఆరోగ్య విషయంలో ముందు జాగ్రత్తతీసుకోండి వారప్రారంభంలో కొంత ఉత్సాహకరమైన సంఘటనలు జరుగుతాయి. స్త్రీలతో కలహాలు రాకుండా చూసుకోండి. ఉద్యోగంలో స్థానచలన సూచన లున్నవి. మాటపట్టింపులు వచ్చే సూచన లున్నవి.

తుల

(చిత్త3.4, స్వాతి, విశాఖ 1. 2. 3)

మీపురోభివృద్ధిని గురించి ఆప్తులతో సమాలోచనలు జరుపుతారు. సంఘ సమావేశాలలో పాల్గొంటారు. రాజకీయాలలో మీకు కావలసిన ఆప్తునికి హోదా పెరుగుతుంది. కాంట్రాక్టు పనులు,కమీషన్ జేరాలు లాభించును. మీపలుకుబడితో మీక్రింద పనిచేసేవారికి ఉపకారాలుచేసి అభివృద్ధికి తెస్తారు. ప్రయాణాలు సాగవు. ఆదాయం పెంపుదల కృషిచేస్తారు. రావలసిన బాకీలు నిష్టూర్యంతో వసూలుచేస్తారు. పెద్దల కాలూకి ఆశ్రిపాస్తులను గురించిన ఒప్పందాలు పూర్తి చేయగలుగుతారు. పితృవర్గబంధువుల ఆరోగ్యం ఆందోళన కల్గించును.శత్రువులను అదుపులోఉంచుతారు. గవర్నమెంటుకు సంబంధించిన కార్యములు మీకు లాభదాయకంగా పూర్తి అవుతాయి. గౌరవమర్యాదలు పెరుగుతాయి. వృత్తి వ్యాపారాలు పెంపుదలచేస్తారు. ఉద్యోగంలో జవాబుదారీ పెరుగుతుంది.

వృశ్చికం

(విశాఖ 4. అనూరాధ.జ్యేష్ట)

వారప్రారంభంలో కొన్ని చికాకులు. వ్యవహారభయంకల్గి క్రమంగా సర్దుకుంటాయి. ప్రతి చిన్నవిషయానికి ఆందోళనపడతారు. అందరిని అనుమానిస్తారు. మీకు సహకరిస్తానని మాటఇచ్చిన వెద్దమనిషి ముఖం తప్పిస్తాడు బుధవారం నుండి మీ ప్రవర్తనలో మార్పు వచ్చి కార్యసాధనకు కృషిచేస్తారు.ఆదాయంలో చెప్పుకోతగిన అభివృద్ధి కనిపించదు. ఖర్చులు విశేషంగా పెరుగుతాయి. సంతాన ఆరోగ్యాలు తృప్తిగా ఉండవు. కుటుంబంలో ఏదోరకమైన కొరతకనిపిస్తుంది భోజనవసతులు సరిగా అమరవు. బంధుమిత్రులతో ఎక్కువగా కల్పించుకొని మాట్లాడవద్దు. మీరుమంచి చెప్పినా అపార్థం చేసుకుంటారు.చేతిలో నలుగున్నపనులు పూర్తి అవుతాయి. నూతన ప్రయత్నాలకు అనుకూలతకు.వ.వృత్తివ్యాపారాలు మెరుగుగాక కనిపించును. ఉద్యోగంలో నిదానం అవసరం.

ధనుస్సు

(మూల పూర్వాషాఢ.ఉత్తరాషాఢ 1)

సాధ్యమైనంతవరకు ఇతరులమిమ్ములను గురించి ఎటువంటి ప్రచారాలు చేసినావాటికి ప్రాధాన్యత ఇవ్వకండి. ఇతరుల సలహాలు నమ్మకండి. మీఅత్తకు వ్యాయమనిలోచినరీతిన ప్రవర్తించండి. రావలసినడబ్బు సమయానికిచేతికందదు ఖర్చులు పెరుగుతాయి. కొన్ని సంఖ్యా తనాలకు ఋణం చేయవలసివస్తుంది. చిరకాలమిత్రుడు దూర దేశం నుంచి మీతో సంప్రదింపులకు వస్తాడు. కోర్టు కచ్చేరి వివాదాలలో లోగడఉన్న అనుమానాలు తీరిపోతాయి. వైవనింతన పెరుగుతుంది. అప్పులు ఇవ్వడం మంచిదికాదు. యంత్రములు. అయుధములు వినియోగించుటలో జాగ్రత్త అవసరం. భార్యతో ఘర్షణలకు దిగే సమయం కాదు. ఆరోగ్యం బాగుంటుంది. భారాంతమందు శుభలేఖలందుతాయి. వృత్తి వ్యాపారాలలో కారణం లేని అనుమానాలువడతారు. ఉద్యోగంలో స్థానచలన సూచనలున్నవి.

మకరం

ఉత్తరాషాఢ రోజి 3.4.శ్రవణం ధనిష్ట1.2

అప్పుడప్పుడు అనేక సమస్యలు ఎదురౌతూఉంటాయి వాటి కొరకు ఆందోళనపడి అధైర్య పడకండి. అకస్మాత్తుగా మీరు అనుకోని చోటు నుంచి సహాయం లభిస్తుంది. ఉత్సాహం ధైర్యం కల్గుతుంది. వ్యవహారాల విషయంలో ఇతరులమీద ఆధారపడడం మంచిది కాదు. స్వంతంగా చూచుకొంటే మీ యందుండే గౌరవాన్నిబట్టి ఎటువంటి వారైనా సహాయం చేసి పెడతారు కుటుంబంలో ఆనంద ముంటుంది. పిల్లల విద్యాభివృద్ధులు, నడత తృప్తికలిగిస్తుంది పాడిపంటలు బాగుంటాయి. కాంట్రాక్టు పనులు ఆటంకాలు లేకుండా నడుస్తాయి. ప్రయాణాలుచేస్తారు. అధికారులవల్ల మెప్పు పొందుతారు. స్పెక్యులేషన్‌లో నష్టముండదు. వృత్తివ్యాపారాలలో కొన్ని వర్దుబాట్లు చేస్తారు ఉద్యోగంలో మీమీద అసూయపడేవారు కొందరుంటారు.

కుంభం

(ధనిష్ట 3, 4 శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

మీరు కొరత లేకుండా తలపెట్టిన పనులు ఉత్సాహంగా సాగిపోతాయి. కాంట్రాక్టుపనులు చురుకుగా పూర్తి చేయడానికి మనుష్యులను పెంచుతారు. డబ్బు వచ్చినది వచ్చినట్లు ఖర్చుఅవుతుంది. కుటుంబఖర్చులు పెరుగుతాయి. బహుమతులకు, పుణ్యకార్యాలకు చందాలకు కూడా ఏదోవిధంగా ఖర్చుచేస్తారు. కుటుంబంలో బంధువులనందడుంటుంది. పైకి కనపర్చక పోయినా వారివల్ల కొంతబాధపడతారు. కోర్టువివాదాలను గురించి వార్తలందుతాయి. దానితో కొంత ధైర్యం వస్తుంది. గృహములు, భూములకు సంబంధించిన అగ్రిమెంట్లు వ్రాతకోతలు పూర్తిచేస్తారు. వ్యాపార అభివృద్ధిని గురించి ఆప్తులతో సంప్రదింపులు జరుపుతారు. ఉద్యోగంలో క్రిందివారిమాటలు నమ్మకండి.

మీనం

(పూర్వాభాద్ర4.ఉత్తరాభాద్ర,రేవతి)

విద్యాభివృద్ధికి సంబంధించిన వాటిలోను సాహిత్య కృషిలోను శ్రద్ధ పెరుగుతుంది. ఇందుకు సంబంధించిన సమావేశాలలోను, చర్చలలోను పాల్గొంటారు. ప్రయాణాలు చేస్తారు. మీ వెంట ఒకరు ఉంటేనే గాని మీకు తోచదు ఆదాయం పెంచే ప్రయత్నాలు చేస్తారు. వినోద కాలక్షేపం చేస్తారు. దూర మిత్రులనుండి జాబులందుతాయి మీ సహాయం కోరినవారిని కాదనలేక బాధ్యతలు పెంచుకుంటారు పుణ్యకార్యాలు. పూజలు జరుపుతారు. కోర్టు కచ్చేరి వ్యవహారాలలో మాంద్యం ఏర్పడుతుంది. అందుకు మీఅశ్రద్ధకూడా కొంత కారణమవుతుంది. డబ్బుఇబ్బందులుండవు. ప్రవసంగాలలో మీ మాట చెల్లించుకుంటారు. ఆరోగ్యం బాగుంటుంది. వృత్తి వ్యాపారాలలో మీ కృషికి తగినట్లు అవకాశాలు కూడా ఉంటాయి. ఉద్యోగం ప్రశాంతంగా సాగిపోతుంది.

మీ ప్రశ్నకు జవాబు

నా.బా(కొత్తకొండ) ప్రస్తుత ఉద్యోగం స్థిరంగా ఉంటుంది.

వి.శ్రీ(భువనగిరి) మీభార్య దూరపనిగా ఉంటుంది. సామాన్యవిద్య కలిగి యుండును.

యం.ఉ.మ.రా(బోయివల్లి) శాశ్వతంగా ఉద్యోగంచేసిన తరువాత స్వతంత్రవ్యాపారం చేసుకుంటారు.

పో.జ.రా(తణుకు)అల్లైలోపల ట్రాన్సు ఫరుకు అనుకూలంగా ఉంది.

ఆర్.బా (సుల్తాన్ బజార్) గత సంవత్సరంకంటే యీ సంవత్సరం ఆర్థికంగాను ఇతరవిధంగాను బాగుంటుంది.పిల్లల శుభకార్యం చేస్తారు.

అమరిశెట్టి(సింగోటము)పై సంవత్సరగృహ ప్రాప్తికల్గుతుంది.

లొ.సం (గవర్నరుపేట) వచ్చే రెండు సంవత్సరములు జీవితములో అభివృద్ధి కనిపిస్తుంది.

పి.వెం.రా.చ (చిలకలపూడి) మీ 32 వయసునుంచి మంచిరోజులుప్రారంభ మగును.

పో.వ.రా(శికింద్రాబాద్)నాల్గు మాసములలో ఆరోగ్యం బాగువడుతుంది. రెండు మాసములలో ఉద్యోగంలో సెలెక్షన్ వస్తుంది.

కె.బా.రా (శికింద్రాబాద్) యీ సంవత్సరం దగ్గరలోనే వివాహం జరుగుతుంది సెప్టెంబర్‌లో పరీక్షలో జయము పొందుతారు. వివాహం తరువాత యోగ ప్రారంభమగును.

యం.పి(సుధీర) మీతీవిపంలో పెద్దపొరపాటు జరిగిపోయింది. జూన్ లో స్థానచలనంతో మీ జీవితం బాగువడుతుంది.

కా.వె.మ.గి రా(పైడిపల్లి) 36 నుంచి మీకష్టాలు తొలగిపోతాయి.

వి.న.గో (ఖాజీపేట) ఖరైతరువాత నాల్గు మాసములలో ప్రమోషన్ లభిస్తుంది.

కు.న రా.శ (అఫ్జల్‌గంజ్) గవర్నమెంటు ఉద్యోగం చేస్తారు.

తి.ఆ.రా (ప్రొద్దుటూరు) వచ్చే సంవత్సరం ప్రయత్నించండి, కష్టం మీద నినిమాలో ప్రవేశించకల్గుతారు.

నాం.ఆనందయ్య(భువనగిరి)ఒకరేజనేక ప్రశ్నలడిగినే మిగతావారికి ఇబ్బంది కలుతుంది. అల్లోబరు మానం అనుకూలంగా ఉంటుంది.

వ.ఉ.మ(మెదక్) ఇంజనీరింగులో సీటు దొరుకుటకు శ్రమ ఎక్కువగా ఉంటుంది.

బ్రా.చంద్రయ్య(నిజామాబాద్)పై సంవత్సరం వ్యాపారం చేయకల్గుతారు.

మో. మం. రా (కాచిగూడ) వైద్య విద్యలో సీటుదొరుకుతుంది.

జె.మ(జోగిపేట)ప్రేమ వివాహంకాదు.

రెం.అ. రా. కృ. శా (హైదరాబాద్) ఉద్యోగం దొరుకుతుంది సినిమా ఆశ ఫలించదు.

యం.బి(కోరుట్ల)మీరనుకున్నట్లుకాను వస్తుంది.

ము.నా.భూ(చిన్నచీరోడు) వ్యాపారం రెండు సంవత్సరముల తరువరి లాభించును.

ఓ.సూ.నా(తణుకు)సెంట్రల్ సర్వీస్‌లో ప్రవేశిస్తారు.

బం.ల.రా. చా (నిజామాబాద్) ఆరు మాసములలో ఉద్యోగం లభిస్తుంది.

న. వెం.చ (నరసాపూరుపేట) 24లో ఉద్యోగప్రాప్తి లభిస్తుంది.

వె.రా.రా(నిజామాబాద్) పై చదువు సాగుతుంది. వివాహముకు ఇంకా టైముంది. ముందు చదువు పూర్తి చేయండి.

మీ ప్రశ్న

మా దైవజ్ఞులను మీ భవిష్యత్తు గురించిన ఒక ప్రశ్నకు జవాబుయిచ్చుటకు ఏర్పాటు చేసినాము. ఈ క్రింది వివరములతో ఈ కూపను సంపినంతట జవాబుకు ఎదురు చూడవచ్చును

మా పేరు	....	....	....	....	....
ప్రశ్న	....	....	....	....	....
పుట్టిన స్థలము పేరు	....	....	....	....	....
సమయము	....	....	....	....	....
పుట్టిన తేది	....	....	....	....	....
విలాసము	....	....	....	....	....

మేకలు, గొఱ్ఱెలను మేపుకుంటూ కాలక్షేపము చేస్తున్న ఒక లఢకీ పశులకాపరి

నెమిలడఖ్

సముద్ర మట్టానికి దాదాపు పన్నెండు వేల అడుగుల ఎత్తువున్న లడఖ్ లో యిప్పుడు దేశంలో యితర ప్రాంతాలలో వలనే అభివృద్ధి కృషి చురుకుగా సాగిపోతోంది.

శ్రీనగర్ కూ, లేకూ మధ్య రోడ్డు నడడం, శ్రీనగర్, లేల మధ్య విమానాలు నడపడానికి ఏర్పాట్లు సాగడం, విద్యా సౌకర్యాలూ. తంతి, తపాలా సౌకర్యాలూ విస్తృతం కావడం-వీటితో లడఖ్ స్వరూపమే మారిపోయింది.

లడఖ్‌లో వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేసేందుకూ, కుటీర పరిశ్రమలు వర్ధిల్లేటట్లు చూసేందుకుగా సహకార సంఘాలేర్పడ్డాయి. పశు సంపదను అభివృద్ధి చేసేందుకు పశు పోషణ కేంద్రాలేర్పడ్డాయి. ఆరోగ్య సౌకర్యాలు పెంపొందించబడ్డాయి. తమ ఆర్థిక వ్యవస్థను సుసంపన్నం చేసుకునేందుకు స్వతహాగా శ్రమజీవులైన లడఖ్ ప్రజలు యిప్పుడు మరింత కష్టించి పని చేస్తున్నారు.

లడఖ్ ప్రజలు సొమ్ములు,నిజాయితీ పరులు. ఎప్పుడూ ఆనందంగా వుంటారు వారి ఓరిమికీ, సహనానికీ పరిమితిలేదు. వారిలో అధిక సంఖ్యాకులు బౌద్ధమతస్థులు. ఆ జనాభాలో బౌద్ధ భిక్షువులు ప్రముఖవర్గం ఎత్తైన పర్వతసానువులపై బౌద్ధ విహారాలు ఎన్నో వున్నాయి. బౌద్ధ ధర్మాన్ని ప్రచారంచేసే మాత్రు లెన్నో యీనాటికీ ఆ బౌద్ధ విహారాలపై వ. యితర ప్రాచీన శిల్పాలపైన కనిపిస్తూ వుంటాయి. లడఖ్‌లో బౌద్ధ విహారంలేని గ్రామమంటూ లేదు.

లడఖ్ ప్రజలలో అధిక సంఖ్యాకుల ప్రధాన వృత్తి వ్యవసాయ మూ, గొర్రెల పెంపకమూను. మానవునికి ప్రకృతి అంతగా ఉపయోగపడని యీ ప్రాంతంలో ప్రజల జీవనం కష్టసాధ్యం. ఏమైనా లడఖ్ ప్రజలు అల్పసంతోషులుగా వుంటూ, నృత్య సంగీతాది సత్కాలక్షేపంతో తమ జీవనాన్ని సుఖప్రదం చేసుకుంటారు.

పురుషులు పొడుగాటి ఉన్ని కోటులూ, గొర్రె చర్మంతో చేసిన టోపీలూ ధరిస్తారు. స్త్రీలు రంగురంగుల ఉన్ని పెట్టె కోట్లపై ఉన్నితో తయారుచేసిన వల్లని జాకెట్లు ధరిస్తారు. పూపలతోకుట్టిన తలరుమాళ్లు ధరిస్తారు. స్త్రీలూ, పురుషులూ కూడా బూట్లు వేసుకుంటారు. వారి ఆహారం "ట్యాంబా" దానిని బార్లీతో తయారుచేస్తారు. ఉప్పు వెన్న వేసుకుని భుజిస్తారు. వారి పానీయం టేనీరు.పండుగలూ,పబ్బాలూ వచ్చినపుడు మాంసం తింటారు. బార్లీని పులవబెట్టి తయారుచేసే "ఛాంగ్" అనే మద్యాన్నికూడా వారు సేవిస్తారు.

శాంతి నిలయంగా పేరొందిన లడఖ్‌లో వైరాలు దాడివల్ల అశాంతి రేగింది. ధైర్యశాలులైన లడఖ్ యువకులు మన సైనికులతో భుజం భుజం కలిపి దురాక్రమణదారులను త్రిప్పి కొట్టేందుకూ, మన పరిపాలనద్దుల రక్షించేందుకూ సన్నద్ధంగా వున్నారు.

లఢక్ రాజధాని "లె" పట్టణంలోని ఒక వీధిలో లఢక్ పౌరులు

బస్తీలలో కేన్సర్ వ్యాధి వ్యాప్తికి కారణాలు

'మనంపిల్చేగాలి మనకు ప్రాణహాని తెస్తున్నది' అనే నిర్ణయానికివెళ్ళుమంది పశ్చిమ జర్మనీ వైద్యులు. వైద్య పరిశోధకులువచ్చారు. పూర్వకాలంలో పొగాకుకాల్చడంవల్లను, బస్తీలలోని మామూలు వాయువులవల్ల మాత్రమే ప్రమాదం వుండేది. కాని ఇప్పుడునూనెలకు సంబంధించిన ఇంధన వాయువుల ప్రమాదం హెచ్చింది. మోటారు రవాణా, నూనెలను ఇంధనంగా వాడినందున వచ్చే వాయువులవల్ల పెద్ద నగరాల వాతావరణం దెబ్బతింటున్నది. వీనివల్ల ఊపిరితిత్తులు, శ్వాసమార్గాలు

డేలియా లాంజే

జబ్బుపడుతున్నవి. దీనికి సిగరెట్లు కాల్చడంకూడా తోడ్పడి, కేన్సర్ వ్యాధిని పెంచుతున్నవి.

పొగాకు కాల్చడంవల్ల ప్రమాదం కలదని అమెరికాలో వచ్చిన హెచ్చరికవల్ల "పొగత్రాగడం మానటికి ఏదో వంతులు తగ్గినట్లు" తెలియ వచ్చింది పశ్చిమ జర్మనీలో కూడా ఈ ఫలితం కానవచ్చింది అయితే సిగరెట్లు త్రాగడం తగ్గించినందువల్ల ఊపిరితిత్తులలోను, శ్వాసనాళాలలోను కేన్సర్ పుట్టుక తగ్గుతుందా? పశ్చిమజర్మనీ శాస్త్రజ్ఞులు కొందరు "తగ్గదు" అని సమాధానం చెప్పారు. వీరి అభిప్రాయం ప్రకారం ఈ వ్యాధి వ్యాప్తి ఇంకా హెచ్చుతుంది

మొత్తంమీద చూడగా "ఊపిరితిత్తులలో కేన్సర్" రావడానికిగల కారణాలు విదితమైన సూచనలు నున్నాయి ఇవికూడా పై సూచనలు మాత్రమే. వైద్య శాస్త్రజ్ఞులు ఇంతకాలంగా ఈ వ్యాధినిర్మూలనకు ఎంతగా కృషి చేసినప్పటికీ అగలు కేన్సర్ వ్యాధి పుట్టుక పై దేనివల్లనూ లేక రేడియోయాక్టివ్ పదార్థాలవల్లనూ లేదా ఇతర శ్రీములవల్లనూ అనేది ఇంత తరకు స్పష్టం కాలేదు. కాగా ఇతర

(మిగిలా 8వ పేజీలో)

దూర్తుడి కసిఫలితం

(4వ పేజీ తరువాయి)

మీరనుకుంటారు ఎంత గర్వం అహంకారం అని! నిజమే నాకు అహంకారముంది. జీవితంలో నేనెప్పుడూ పొరపాటు చెయ్యను. అందుకే మిమ్మల్ని నాతప్పుతమించమనిఅడగలేకపోయాను మీరు అడిగిన ప్రశ్నకి జవాబు రాస్తున్నాను. మీమీద నా గర్వంలోనున్న మీ బిడ్డ—

ప్రభాకరం ఉలికిపడ్డాడు. హోయ్.... భగవాన్ సుప్రియ తల్లి కాబోతోందా! రెండు చేతుల్లో తలదాచుకు విలపించాడు ప్రభాకరం తమాఇంచుకు పేజీ తిప్పాడు,

మీ బిడ్డమీద అనపెట్టి చెప్తున్నాను, మీరు అఖిల పేరు చెప్పేవరకూ రాసుంగుర్తురాలేదు నాకు. ఎప్పుడో పన్నెండు సంవత్సరాలనాడు చూశాను. అప్పటి రామానికీ ఇప్పటి రామానికీ పోలిక లేదు.అందువల్లేపోల్చుకోలేకపోయాను. అఖిల నా క్లాస్‌మేట్ అదీ ఒక్క సంవత్సరమే వాళ్ళ నాన్నగారు మావూళ్ళో ఒక్క సంవత్సరమే ఉన్నారు. తర్వాత ఆయన కి విజయవాడ ట్రాన్స్‌ఫర్ అయ్యింది. అప్పుడు నాకు పదిహేనో సంవత్సరం అఖిల కూడా నావయసూ. నాక్లాసూకావటంతో తొందరగా స్నేహితులమయ్యాం. తరచు ఆమె మా ఇంటికి నేను వాళ్ళింటికి వెళ్తూ వస్తూవుండే వాళ్ళం. అఖిల అన్నయ్య రామచంద్ర విజయవాడలో ఇంటర్ చదువుతున్నాడు. వేసవి సెలవలకి అతను ఇంటికొచ్చాడు. నేను వాళ్ళింటికెళ్ళినప్పుడెప్పుడైనా నాటకసారి కనిపిస్తూ వుండేవాడు.అప్పుడప్పుడూ అఖిల బలవంతం మీద కలసి కారమ్స్ ఆడుతుండే వాళ్ళం అతను నాతో చొరవగా మాటాడేవాడు.కాలేజీ కబుర్లూ అవీ చెబుతుండేవాడు. చిన్న తనం అవటం వల్లా, అతని చనువుని అర్థం చేసుకోలేకపోవటంవల్లా అతన్ని దూరంగా వుంచాలనే ఆలోచన కల్గలేదునాకు. ఒకరోజు సాయంత్రం ఏంతోచక అఖిల ఇంటికి వెళ్ళాను. ఇంట్లో ఎవరూ లేరు.రామం ఉన్నాడు.

తనకి తలనొప్పిగావుండి నినిమాకి వెళ్ళలేదనీ. ఇంట్లో అంతా వెళ్ళారని ఏం తోచటంలేదు కాసేపు కారమ్స్ ఆడుకుందాం కూచోమని అన్నాడు. అప్పటికి చెడు అంటే ఏమిటో తెలియని నేను ఒంటరిగా అతనితో ఆడటం మంచిదాదని తెలుసుకోలేకపోయాను. ఒక బోర్డు అయ్యింది. రెండోఆటకి కాయిన్స్ పేరుస్తూ "కొంచెం మంచినీళ్ళు తెచ్చిపెట్టు సుప్రియా అన్నాడు. నేను లోపలకెళ్ళి మంచినీళ్ళు తెచ్చి గ్లాస్ అందించబోయాను. అతను నా చెయ్యి పట్టుకు దగ్గరకి లాక్కున్నాడు. నేను ఖంగారుగా నా చేతిలో గ్లాస్ అతని ముఖానికేసి కొట్టాను. అతను అమ్మా అంటూ నాచెయ్యి వదిలేశాడు. దడదడ లాడే గుండెలతో ఒక్క పరుగు నింటికొచ్చాను. నా భయంచూసిన అమ్మ అడిగింది. అంత ఆయాసంగా ఉన్నా చేమిటని అమ్మ గుండెలకు హత్తుకుపోయి ఎక్కిళ్ళతో అంతా చెప్పాను. అమ్మ ఓదార్చి ఇంకెప్పుడూ అలా మొగనిల్లు లున్నచోటికి ఒంటరిగా వెళ్ళవద్దంది. ఆ తర్వాత అఖిలచెప్పింది, వాళ్ళునినిమాకెళ్ళనరోజుఅనవాళ్ళన్నయ తల నొప్పిగావుంది ఇంట్లో వుండిపోయాడని మంచినీళ్ళకి లోపలకెళ్ళబోతూ తూలి గడపమీదపడి తేనుదుటి బాగా దెబ్బతగిలిందని మరో వారంలో అల సేనాన్ని వాళ్ళని అక్కడ లేకుండా చేశారు. అప్పటికప్పుడు మళ్ళీ మీరు గుర్తు చేశారు. ఈ మధ్యకాలంలో శశ్వానిగురించి నాకు గుర్తేలేదు.

అదీ రామచంద్రతో నా పరిచయం

నిద్రలో చదువు

(8వ పేజీ తరువాయి)

500 ప్రయోగాలు జరిపినమీదట హాలాసంగతి తెలుసుకున్నారు. మేము పని చేసే యూనివర్సిటీలో జరిగిన ప్రయోగాలవలన తెలిసిన సమాచారం కూడా హిప్నోపెడిక్స్‌కుఅనుకూలంగాచేవుంది. ఆరు గంటల నుంచి ఎనిమిది గంటల హిప్నోటిక్ నిద్రలో విద్యార్థులు,పోస్టుగ్రాడ్యుయేటులు 200 నుంచి 400 మాటలవరకూ కంఠస్థం చేయగల్గారు. మామూలుగా అయితే 8వ ఫారం విద్యార్థికైతే సంవత్సరానికి కనీసం 250 పరభాషా పదాలను కంఠస్థం చేయించగలరు.

పిల్లలు స్వయంగా విద్య నేర్చుకోడానికి, పెద్దలు స్వయంగా చికిత్స నేర్చుకోడానికి కూడ యీ హిప్నోపెడిక్స్ ఉపయోగపడే అవకాశాలున్నాయి. విద్యాబోధన వర్ధతులు, ఉపశమన వాక్యాలద్వారా రోగాలను నయంచేసే వైద్య విధానాలు కూడ విద్యార్థి లోను, రోగిలోను స్థిరమైన నమ్మకాలను కలిగించడానికే ఉద్దేశించబడ్డాయి

హిప్నోపెడిక్స్‌ను గురించి చెప్పేటప్పుడు మరువరూడని విషయం ఇంకా కటివుంది. ఒక వయస్సులో మనలో కొన్ని సామర్థ్యాలుకలుగుతూఉంటాయి. కొన్ని అంతర్ధానమవుతూంటాయి. వయోజనులు పరిభాషను నేర్చుకోవడం కష్టమయేది. అందువలనే అనే విషయంలోకి విదితమే. వయస్సువల్ల వచ్చే అటువంటిఅవరోధాలను హిప్నోపెడిక్స్ తొలగించగలదు. అయినప్పటికీ ఈ రంగంలో చెయవలసినది ఇంకా చాలా వుంది. ఉత్సాహవంతులైన పరిశోధకులు వచ్చి దానిని చెరవేర్చాలి.

ఆ చిన్నబాటి వంపుటన నా స్మృతిపటం మీద మచ్చుకైనా మిగిలలేదు. మీరు అడిగిన వెంటనే అర్థంకాలేదు అని నా సటనన్నారు మీరు అవతల కెళ్ళాక ఎంతోసేపు ఆలోచించాను రామంనే పని తెలిసి మీకీకథ చెప్పాడో మరి ఆడపిల్లల జీవితాలతో ఆటలాడాలనే వక్రబుద్ధి అతన్నిందుకు ప్రేరేపించిందో ఏదైనా కానీండి ఇందులో నా పొరపాటు తప్పు ఏమీ లేదు యీ మాట భగవంతుడిముందు కూడా నిర్భయంగా చెప్పగలను ... నాకు మీ దగ్గరలేని చోటు ఇంకెక్కడ లభిస్తుంది? ఇంత అవమానం అవవాడు నా స్త్రీతనమొయ్యలేని భారం భగ్గు పుట్టిల్లు చేరలేను. కాని మన మధుర దాంపత్య చిహ్నం నాలో చోటుకోసు కుంటోంది. అందుకే కావంతే భయపడ్డాను. ఈ విశాల ప్రపంచంలో చెట్టునీడైనా ఆశ్రయం ఇవ్వదా నేను యీ రోజెంత ఆనందంగా చెప్పాలనుక